



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పార్క్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 256 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 2 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/- | గురువారం 16 ఏప్రిల్ 2025

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# పల్లె ప్రజల గొంతులకు గుక్కెడు తాగు నీళ్లు కరువు..



ఏప్రిల్ 17, (రిపబ్లిక్ న్యూస్): పల్లె ప్రజల గొంతులకు గుక్కడు తాగు నీరు కరవయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పల్లె ప్రజల గొంతులు ఎండుతున్నాయి. బిందని నీళ్ల కోసం మైల దూరం వెళ్లి డిచ్చుకోవాల్సిన పరిస్థితి. ఎండలు మండుతున్నాయి... మార్చిలోనే 41 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి.. పల్లెసీమల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి.. కందనవోలు జల కంఠాభరణంగా తుంగభద్ర నది ప్రవహిస్తున్నా దాహం తీరడం లేదు. ఎల్లెల్సీ, హంద్రీనీవా కాలువలు ఉన్నా.. గ్రామాల్లో తాగునీటికి అల్లాడుతున్నాయి.. జిల్లాలో 76 గ్రామాల్లో అరకొర తాగునీటి వసతులే ఉన్నాయి.. పల్లెలకు నీరు సరఫరా చేయడానికి రూ.3.90 కోట్లు నిధులు కావాలంటూ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజనీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పల్లెల్లో తాగునీటి ఎద్దడి ఎలా ఉందో తెలుసుకోడానికి ఇది చాలు. పశ్చిమ ప్రాంతంలోని మెజార్టీ గ్రామాల దాహం తీర్చడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

కర్నూలు జిల్లాలో కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, పాణ్యం నియోజకవర్గాల్లో 484 పంచాయతీలు, 237 మజరా గ్రామాలు కలిపి 721 గ్రామాలు ఉన్నాయి. 33 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు (సీపీడబ్ల్యూఎస్) 354 గ్రామాలకు శుద్ధి చేసిన (ఫిల్టర్) తాగునీరు సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. మిగిలిన 367 గ్రామాలకు చేతిబోర్లు, పీడబ్ల్యూఎస్, ఎంపీడబ్ల్యూఎస్ పథకాలపై ఆధార పడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటితే.. ఈ పథకాలు ఒట్టిపోయి తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. సీపీడబ్ల్యూఎస్ పరిధిలో కూడా శివారు గ్రామాల్లో వారంలో ఒకటిరెండు రోజులు కూడా నీటి సరఫరా చేయడం లేదు. వేసవి ఎండలు బలపడడంతో పాటు గ్రామాల్లో తాగునీటి సమస్యలు కూడా తీవ్రం అవుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో నీటి సమస్యలు జఠిలం అవుతాయని క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.

## తాగునీటికి తల్లడిల్లుతున్న గ్రామాలు



## 76 గ్రామాల్లో తీవ్ర తాగు నీటి ఎద్దడి

రాష్ట్రంలో కరువు మండలాలుగా గుర్తిస్తూ విపత్తుల నిర్వహణ శాఖ గత ఏడాది అక్టోబరు 29న జీఓ ఎంఎస్ నంబరు.15 జారీ చేసింది. దీని ప్రకారం జిల్లాలో 21 మండలాల్లో తీవ్రమైన కరువు, రెండు మండలాలను మధ్యంతర కరువు ప్రాంతాలుగా గుర్తించింది. ఈ నివేదిక ప్రకారం జిల్లాలో 76 గ్రామాల్లో వేసవిలో తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొనే అవకాశం ఉందని అంచనా వేశారు. ఆ గ్రామాలకు తాగునీటి రవాణా (ట్రాన్స్‌పోర్టేషన్) కోసం రూ.3.90 కోట్లు, చేతిబోర్లు, పీడబ్ల్యూఎస్, ఎంపీడబ్ల్యూఎస్ పథకాల బోర్లు డీపెనింగ్, ఫ్లషింగ్, ఇతర మరమ్మతుల కోసం రూ.2.88 కోట్లు కావాలి. మొత్తం రూ.6.91 కోట్లకు ప్రతిపాదనలు పంపించారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తి చేసుకున్నా.. ఇప్పటికీ ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణా చేయాల్సి గ్రామాలు ఉన్నాయంటే.. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతున్నాయి.



## తుంగభద్ర నది ఎండిపోతే.. తీవ్ర సమస్య తప్పదు

జిల్లాలో 33 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు (సీపీడబ్ల్యూఎస్) ఉంటే.. ఎస్ఎస్ ట్యాంకులు 26 ఉన్నాయి. అందులో 24 ట్యాంకుల్లో 75 శాతం, రెండు ఎస్ఎస్ ట్యాంకుల్లో 25-50 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. అవి కూడా 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకులు కావడంతో పెరిగిన జనాభాకు సరిపడా తాగునీరు సరఫరా చేయలేని పరిస్థితి ఉంది. కౌతాళం మండలం హాల్వి, కోసిగి మండలం సాతనూరు, మంత్రాలయం మండలం మంచాల, నందవరం మండలం చిన్నకొత్తిలికి, నాగులదిన్నె, సుంకేసుల సీపీడబ్ల్యూఎస్ పథకాలు తుంగభద్ర ఆధారంగా నిర్మించారు. 1989లో అమలు చేసిన ఎన్ఏపీ వాటర్ స్కీం, 1999లో అమలు చేసిన నంద్యాల వాటర్ సప్లయ్ స్కీంలో భాగంగా వీటిని నిర్మించారు. అప్పట్లో తుంగభద్రలో ఏడాది పొడవున నీటి ప్రవాహం ఉండడంతో ఎస్ఎస్ ట్యాంక్‌లు లేకుండా నది ప్రవాహ నీటిని ఎత్తిపోసి.. ఆ శుద్ధి చేసి సరఫరా చేసేవారు. ప్రస్తుతం తుంగభద్రకు వరద రోజులు తగ్గిపోయాయి. వేసవిలో చుక్కనీరు లేకుండా ఎండిపోతుంది. హాల్వి, మంచాల నీటి పథకాలకు మాత్రమే ఆరేడేళ్ల క్రితం ఎస్ఎస్ ట్యాంకులు నిర్మించారు. చిన్నకొత్తిలికి, నాగులదిన్నె నీటి పథకాలు నదిపై ఆధారపడ్డాయి. నది ఎండిపోతే ఆ స్కీం పరిధిలోని గ్రామాలకు నీటి కష్టాలు తప్పడం లేదు. జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలో భాగంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

## 76 పల్లెల్లో తీవ్ర తాగు నీటి ఎద్దడి

### నీటి సమస్యతో గ్రామాలు విలవిల



ఆగు నూతి సమస్యతో ఈ గ్రామాల ప్రజలు అల్లాడి పోతున్నారు. ఆదోని బిల్లెకల్లు, బస్సాపురం, చిన్నగోనేహాల్, చిన్నహరివాణం, గణేకల్లు, జాలిమంచి, కుప్పగల్, పాండవగల్లు, కలకలకొండ, కౌతాళం బదినేహాల్, కుంటనహాల్, మదిరె, పొదలకుంట, తోవి, ఉప్పరహాల్, ఆస్పరి జొహరాపురం, డి. కోటకొండ, తొగలగల్లు, మంత్రాలయం చెట్నెహల్లి, కల్లుదేవకుంట, కోసిగి దుద్ది, కోసిగి, నేలకోసిగి హలహర్వి మెదేహాల్, ఎంకేపల్లి, బివినేహాల్, శ్రీధర్‌హాల్, గూడూరు గుడిపాడు, గుడిపాడు, పొన్నకల్లు, కె. నాగులాపురం, మల్లాపురం, పెంచికలపాడు, సి.బెళగల్ సి.బెళగల్, బ్యాతోలి, పలుకుదొడ్డి, పోలకల్, కోడుమూరు బైనదొడ్డి, మెరుగుదొడ్డి, పులకుర్తి, రామచంద్రాపురం, మద్దికెర మదనంతాపురం, బురుజులపత్తికొండ చక్రాల, చందోలి, అటికలగుండు, నలకదొడ్డి, తుగ్గలి బాటతాండ, లింగనేనిదొడ్డి, సీజీ తాండ, చెరువు తాండ, జప్లతాండ, లక్ష్మితాండ, మిద్దెతాండ, వాగులగుడిసెలు, లంకాయపల్లి, రోళ్లపాడు, ఆర్ఎస్ పెండేకల్లు, రోళ్లపాడు తాండ, కల్లూరు ఎ. గోకులపాడు, పర్ల, సలకాపురం, తడకనపల్లె, ఉల్లిందకొండ, ఓర్వకల్లు చెన్నంశెట్టిపల్లి, గుడుంబావితాండ, తిప్పాయిపల్లి, ఉప్పలపాడు, వెంకటాపురం, కర్నూలు అంబేద్కర్‌నగర్, బసవాపురం, దిగువపాడు, ఆర్‌కే దుద్యాల, ఆర్.కొంతలపాడు, రేమట, తులిసాపురం గ్రామాలలో తీవ్ర మంచి నీటి సమస్య ఉంది.

# ఆ బెంగాల్ టీచర్లు కొంతకాలం ఉద్యోగాల్లో కొనసాగొచ్చు:సుప్రీంకోర్టు

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇటీవల ఉద్యోగం కోల్పోయిన బెంగాల్ టీచర్లలో కొందరు కొంతకాలం విధుల్లో కొనసాగడానికి సుప్రీం అనుమతించింది.

దిలీ, ఏప్రిల్ 17, (రిపబ్లిక్ న్యూస్): పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో కొందరు టీచర్లకు స్వల్ప ఊరట లభించింది. నియామక ప్రక్రియ ద్వారా ఎంపికై, ఎలాంటి ఆరోపణలు లేని, 9-12 తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులను కొనసాగించడానికి అనుమతించింది. కొత్త నియామక ప్రక్రియ పూర్తయ్యేవరకు వారు బోధన కొనసాగించొచ్చని చెప్పింది. విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్కు ఒక డెడ్లైన్ విధించింది.



మే 31లోగా కొత్త రిక్రూట్మెంట్ డ్రైవ్ కోసం ప్రకటన ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఎంపిక ప్రక్రియ డిసెంబర్ 31లోగా పూర్తికావాలని స్పష్టంచేసింది. "దీనికి సంబంధించి మే 31లోగా రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ అఫిడవిట్ దాఖలు చేయాలి" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశాలు జారీ చేశారు. ఇక ఈ స్వల్ప ఊరట గ్రూప్-సి, గ్రూప్-డి ఉద్యోగులకు వర్తించదు. టీచర్ల నియమకాన్ని రద్దు చేస్తూ ఈనెల ప్రారంభంలో సుప్రీం తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీరి నియామక ప్రక్రియ యావత్తూ అక్రమాలతో కూడుకొని ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. టీచర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు గత సంవత్సరం ఏప్రిల్లో వెలువరించిన తీర్పును సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఉద్యోగాలు కోల్పోయిన టీచర్లు, సిబ్బంది ఇప్పటివరకూ తాము పొందిన జీతభత్యాలను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. మానవీయ కారణాలరీత్యా కొందరు దివ్యాంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చి వారు ఉద్యోగంలోనే ఉంటారని స్పష్టంచేసింది. వివాదాస్పదంగా మారిన ఈ నియామకాలు 2016లోనే జరిగాయి. అయితే సుప్రీం ఆదేశాలతో పలు పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడింది. విద్యార్థుల చదువుకు అంతరాయం కలుగుతుందంటూ బెంగాల్ ప్రభుత్వం పిటిషన్ వేసిన నేపథ్యంలో ఈ తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

# పోక్సో కేసుల్లో 60-శాతం మంది నిందితులు 18 ఏళ్లలోపు వాళ్లే: హోంమంత్రి అనిత

ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.

విశాఖ, ఏప్రిల్ 17, (రిపబ్లిక్ న్యూస్): ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలిసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు.



పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటున్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్ పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. "రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దు" అని అనిత సూచించారు.

# జగన్ అక్రమాస్తుల కేసు.. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది.



హైదరాబాద్, ఏప్రిల్ 17, (రిపబ్లిక్ న్యూస్): జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

# ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు:కేటీఆర్

మాటల వేట సీఎందే కానీ.. సీఎస్. అధికారులు బలిపశువులవుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 17, (రిపబ్లిక్ న్యూస్): ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారు. ఎంతో మంది నియంతలకు ప్రజలకు గుణపాఠం చెప్పారు. రేవంత్రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా. మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేయరు.



ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలి. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలి. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారు. రేవంత్రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలి మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలవుతున్నారు. ఐఏఎస్, అటవీ అధికారుల వంతైంది.. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉండాలి. రేవంత్రెడ్డి సైన్యంలా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. రేవంత్రెడ్డి ప్రైవేటు ముఠాలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ఎండగట్టింది. భాజపాకు చిత్తశుద్ధి ఉందా? లేదా? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తాం. నెలాఖరులో భారాస భేటీ తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్తాం. ఆధారాలతో సహా వాటికి అందజేస్తాం. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో భాజపాను ఎండగడతాం. రేవంత్రెడ్డి ప్రభుత్వాన్ని భాజపా కాపాడుతోందని చెప్పాల్సి వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆర్థిక దోపిడీ, పర్యావరణంపై దాడి విషయంపై ప్రధాని స్పందించాలి. స్పందించకపోతే ఆయనకు కూడా పాపంలో వాటా ఉందని భావించాల్సి వస్తుంది. చిత్తశుద్ధి ఉంటే రేవంత్రెడ్డి బయటకు రావాలి. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నా అని చెప్పా.. అంతేకానీ అధికారులను బలి చేయలేదు. ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే నేను బాధ్యత తీసుకుంటా" అని కేటీఆర్ తెలిపారు.


printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com


ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1790** : రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి బెంజమిన్ ఫ్రాంక్లిన్ మరణం (జ.1706).
- **1961** : బిలియర్డ్స్ ఆటగాడు గీత్ సేథి జననం.
- **1964**: వాయుమార్గం ద్వారా భూగోళాన్ని చుట్టివచ్చిన మొట్టమొదటి మహిళ జెర్రీ మాక్.
- **1966** : తమిళ సినిమా హీరో విక్రమ్ జననం.
- **1972** : శ్రీలంక కు చెందిన క్రికెట్ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ జననం.
- **1975**: భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మరణం (జ.1888). (చిత్రంలో)
- **2004** : సినిమా నటి సౌందర్య మరణం (జ. 1972).


బెంజమిన్ ఫ్రాంక్లిన్


గీత్ సేథి


జెర్రీ మాక్


విక్రమ్



ముత్తయ్య మురళీధరన్


డా.సర్వేపల్లి రాధాకృష్ణన్



సౌందర్య

# ఎన్టీఆర్ పై ప్రశంసలు కురిపించిన రాజమౌళి

జపాన్ మీడియాతో రాజమౌళి మాట్లాడుతూ ఎన్టీఆర్ పై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్లోని కొమురం భీముడో పాటను గుర్తుచేసుకున్నారు.



స్టార్ హీరో ఎన్టీఆర్ పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. "కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారు" అని రాజమౌళి చెప్పారు. ఇక ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ డాక్యుమెంటరీ నెటిక్స్ లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్లో నూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. దాదాపు చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది.




రిపబ్లిక్ సినిమా CINEMA

## అందుకే దూరంగా ఉన్నా..

# క్షమాపణలు చెప్పిన నజ్రియా

తాను మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నజియా తెలిపారు. అందుకే కొంతకాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.



గతేడాది చివర్లో 'సూక్ష్మ దర్శిని'తో ప్రేక్షకులను పలకరించారు నటి నజ్రియా. దీని షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో రకరకాల కామెంట్స్ మొదలయ్యాయి. తాజాగా నజ్రియా ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని. త్వరలోనే కోలుకుంటానని చెప్పారు. తనను సంప్రదించాలనుకున్న వారికి అందుబాటులో లేనందుకు క్షమించమని కోరుతూ. నోట్ విడుదల చేశారు. "నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్గా లేను. నా 30వ పుట్టినరోజు, నూతన సంవత్సర వేడుకలు, నా చిత్రం సక్సెస్ మీట్లు.. ఇలా దేనికీ నేను హాజరుకాలేదు. ఎన్నో ముఖ్యమైన క్షణాలను మిస్ అయ్యాను. నా గురించి వివరాలు తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్లకు నేను సమాధానం ఇవ్వలేదు. నాకు వారి సినిమాల్లో పాత్రలు ఇవ్వడం కోసం ఎంతోమంది ఫోన్లు చేశారు. వారి ఫోన్లు నేను తీయలేదు. ఈ విషయంలో అందరినీ క్షమించమని కోరుతున్నాను. ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకువస్తాను" అని చెప్పారు. తాజాగా తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఇక ఈ పోస్ట్ను సమంత లైక్ చేశారు. రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నజియా. తర్వాత ఫహద్ ఫాజిల్ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజులుగా నజ్రియా అందరికీ దూరంగా ఉండడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఆమె పోస్ట్లు నజ్రియా నజీం ఫహద్ అని రాయడంతో వీటికి చెక్ పడింది.

రిపబ్లిక్ స్పోర్ట్స్

## దిల్లీ 'సూపర్'కే సూపర్..

# పంజాబ్ను వెనక్కినెట్టి సరికొత్త ఘనత!

ఐపీఎల్ దిల్లీ క్యాపిటల్స్ మరో ఘనతను సాధించింది. రాజస్థాన్ తో మ్యాచ్లో ఢిల్లీ బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించి విజయం సాధించారు.



**ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 15 'సూపర్' ఓవర్లు జరిగాయి. దిల్లీ క్యాపిటల్స్ మాత్రమే ఐదు మ్యాచుల్లో సూపర్ ఓవర్ తోనే ఫలితం రాబట్టాయి. ఇందులో నాలుగు మ్యాచ్లను దిల్లీ విజయం సాధించడం విశేషం. ఇలా సూపర్ ఓవర్లో ఎక్కువ విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా దిల్లీ ఘనత సాధించింది. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ (3 మ్యాచులు)ను దిల్లీ అధిగమించింది. పంజాబ్ నాలుగు మ్యాచుల్లో సూపర్ ఓవర్ను ఆడాల్సివచ్చింది.**

### అతడు రెండు ఓవర్ల యార్కర్లు వేస్తే గెలవకుండా ఉంటామా?:అక్షర్

"ముగింపు ఇలా ఉండటం చాలా బాగుంది. మా ఆరంభం, పవర్ ప్లే చూస్తే ఇంతటి స్కోరు చేస్తామని అనుకోలేదు. తొలి స్ట్రాటజిక్ టైమౌట్ సమయంలో ఎక్కువగా బ్యాటింగ్ గురించే మాట్లాడుకున్నాం. బ్యాటింగ్ చేయడానికి పిచ్ కష్టంగా ఉందనేది వారి మాట. కొత్త బ్యాటర్కు కష్టమేనని అర్థమైంది. అయితే, మెరుగైన స్కోరు సాధించి పెట్టగలిగాం. కానీ, మేం బౌలింగ్ వేసేటప్పుడు అసలైన పోరు ఉంటుందని భావించాం. అందుకుతగినట్టుగానే రాజస్థాన్ దూకుడుగా ఆడింది. ఒకటీ, రెండు వికెట్లు పడగానే మాపై ఉన్న ఒత్తిడి తగ్గింది. వ్యక్తిగతంగా నేనూ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించగలిగా. మా జట్టులో ఓ అద్భుతమైన బౌలర్ ఉన్నాడు. అతడు (స్టార్క్ ను ఉద్దేశించి) 12 యార్కర్లు వేస్తే మా జట్టు గెలవకుండా ఉండగలదా? అందుకే, అతడు దిగ్గజంగా మారాడు" అని దిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ వ్యాఖ్యానించాడు.

## ఇంటి చిట్కాలు

నిమ్మకాయలు.. సీజన్తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వీటిని వాడతారు. అందుకోసమే ఇంట్లోనే ఈ చెట్లని పెంచుతారు. ఈ చెట్లని పెంచేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఎక్కువగా నిమ్మకాయలు కాస్తాయి. అవేంటంటే



ఆహారానికి రుచి పెంచాలన్నా, అలసిన శరీరానికి రిఫ్రెష్మెంట్ ఫీల్ కావాలన్నా, ఆరోగ్యాన్ని కాపాడాలన్నా, బరువు తగ్గించాలన్నా.. ముందు వరుసలో ఉండేవాటిలో నిమ్మకాయలు కూడా ఉన్నాయి. వీటిని మనం ఎలా అయినా వాడతాం. ఇంట్లో నిమ్మకాయలు ఉంటే జ్యూస్లు చేసి వాడతాం. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కలిపి తాగుతాం. నిమ్మ పులిహొర చేస్తాం, నిమ్మతో ఎన్నో రకాల వంటలు చేస్తాం. వీటన్నింటికోసమే చాలా మంది ఇంట్లోనే నిమ్మచెట్లని పెంచుతారు. దీంతో అవసరం ఉన్నప్పుడల్లా నిమ్మకాయల్ని కోసుకోవడానికి. అయితే, నిమ్మ చెట్లని పెంచినా కొన్నిసార్లు చెట్లకి అనుకున్నంతగా కాయలు రావు. పూత సరిగా ఉంటుంది. కాయలు ఎక్కువగా రావు. అలా కాకుండా చెట్టు నిండా నిమ్మకాయలు రావాలంటే ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకోండి.

# నిమ్మ చెట్లకి ఎక్కువగా కాయలు కాయాలంటే

## ఏం చేయాలి, ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలి



### ఏం నాటుతున్నారు



చాలా మంది నిమ్మ చెట్లని నర్సరీ నుంచి తెచ్చుకుంటారు. లేదంటే పండిన పండ్ల నుంచి నిమ్మ గింజల్ని తీసి ఆరబెట్టి పెడుతుంటారు. ఎలా అయినా కూడా నిమ్మ చెట్లు నాటుకుంటాయి. అయితే వాటిని చక్కగా పెంచడానికి మరికొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. నిమ్మచెట్టుని పెంచుకోవాలనుకుంటే మనకి పెద్ద తొట్టి అవసరం. చిన్న వాటిలో చెట్లు అంత త్వరగా పెరగవు. కాబట్టి, మనకి పెద్ద తొట్టిని తీసుకోవాలి. కారణం, నిమ్మ చెట్ల వేర్లు, కొమ్మలు చాలా విస్తృతంగా పెరుగుతాయి. నేలలో నాటితే మంచివి. అలా కాకుండా తొట్టిలో నాటుకోవాలనుకుంటే పెద్ద పెద్ద తొట్టిలు అవ-సరం. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి.

### నేలలో నాటితే



మనం నిమ్మ చెట్లని నేలలో నాటితే మనం వాటి చుట్టూ కాస్త ప్లేస్ వదిలేయాలి. దీనికి కారణం వేర్లు చాలా ఎక్కువగా విస్తరిస్తాయి. కాబట్టి, చుట్టూ కాస్త దూరం వరకూ చెట్లని నాటొద్దు. వేర్లు చక్కగా విస్తరిస్తాయి. చెట్టు సరిగా పెరుగుతుంది.

### పెద్ద తొట్టి



నిమ్మచెట్టుని పెంచుకోవాలనుకుంటే మనకి పెద్ద తొట్టి అవసరం. చిన్న వాటిలో చెట్లు అంత త్వరగా పెరగవు. కాబట్టి, మనకి పెద్ద తొట్టిని తీసుకోవాలి. కారణం, నిమ్మ చెట్ల వేర్లు, కొమ్మలు చాలా విస్తృతంగా పెరుగుతాయి. నేలలో నాటితే మంచివి. అలా కాకుండా తొట్టిలో నాటుకోవాలనుకుంటే పెద్ద పెద్ద తొట్టిలు అవ-సరం. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి.

### సహజ ఎరువులు



ఈ చెట్లు చక్కగా పెరగడానికి సహజ ఎరువులు వాడాలి. అవి ఆవు పేడ, పొటాషియం ఉన్న సహజ ఎరువులని మాత్రమే వాడాలి. 60 శాతం పిట్ నాచు, 40 శాతం కంపోస్ట్ని కలపండి. వీటితోనే చెట్లు చక్కగా పెరుగుతాయి. ఇంట్లో మనం వంట చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలన్నింటిని కూడా వేయొచ్చు.

### ఎండ తగిలేలా



అదే విధంగా, కొన్ని చెట్లకి ఎండ అవసరం లేదు. కానీ, నిమ్మ చెట్లకి ఎండ ఎంత ఎక్కువగా ఉంటే అంత బాగా పెరుగుతాయి. కాబట్టి, ఎండ చక్కగా పడేలా చూడండి. దీంతో చెట్లు బాగా పెరుగుతాయి. గాలి కూడా వీచే ప్రదేశంలోనే చెట్లని పెంచండి. అదే విధంగా, ఈ చెట్లకి మీరు ప్రతి 2, 3 రోజులకి ఓ సారి నీరు పోయండి. ఇలా పోసినప్పుడల్లా చెట్టు చక్కగా తడిచేలా చూడండి. నీటి వల్లే చెట్లు చక్కగా పెరుగుతాయని గుర్తుంచుకోండి.